17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,27 మార్చి 2024


## సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే 'చిన్నం'



**ఏలూరు, సూర్యబ్యూరో/ నూజివీడు, మేజర్‌న్యూస్ :** నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య మంగళవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. రామకోటయ్య ను సీఎం సాదరంగా ఆహ్వానించి, వైసీపీ కండువా కప్పిపార్టీలో చేర్చుకున్నారు. వైసీపీ విజయానికి ఐక్యంగా నాయకులందరూ కృషి చేయాలని సీఎం ఈసందర్భంగా వ్యాఖ్యా నించారు.కాగా చిన్నంరామకోటయ్య ఇప్పటివరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధపడి,నూజివీడునియోజకవర్గంలో సుడిగాలి పర్యటనచేశారు.పలువురునాయకులను, తటస్తులను, యువకులను, మాజీ టిడిపి నాయకులను వరుసగా కలుస్తూ వచ్చారు.పలు గ్రామా ల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు ప్రకటించిసమావేశాలు నిర్వహించారు. అయితే అనూహ్యంగా సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. 2009లో ఎమ్మెల్యే మేకా ప్రతాప అప్పారావుపై టిడిపి అభ్యర్థిగా చిన్నం రామకోటయ్య విజయం సాధించిన విషయం విధితమే.

## వైసీపీలో చేరిన రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి కొల్లా బత్తుల సరస్వతి రావు మంగళవారం వైయస్సార్ పార్టీలో చేరారు. స్థానిక 26వ వార్డుకు చెందిన సరస్వతి రావు స్థానిక కౌన్సిలర్ జిల్లెల్ల దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్‌ముదునూరి ప్రసాద్ రాజు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మే నెలలో జరిగే ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయవల సిందిగా ప్రసాదరాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజెటి జాన్ కెనడి, నల్లమిల్లి జోసెఫ్, వంగలపూడి జకరయ్య పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీ మాగంటి బాబు చూపు

# వైసీపీ వైపు?

**రెండు రోజులుగా సోషల్ మీడియాలో పుకార్లు షికార్లు ..**
**ఎంపీ అభ్యర్థి మహేష్ యాదవ్ సమావేశానికి గైర్హాజరు ..**
**పార్టీ మారే వార్తలపై ఖండించని బాబు, టిడిపి**



**ఏలూరు, సూర్య బ్యూరో :** మాజీ మంత్రి,మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాగంటి వెంకటేశ్వరరావు ( బాబు) వైయస్సార్సీపీలో చేరుతారనే వార్తలు గత రెండు రోజులుగా జిల్లాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ సమాచారాన్ని మాగంటి బాబు కానీ, టిడిపి నాయకులు కానీ ఇంతవరకు ఖండించకపోవడం గమనార్హం. సోమవారం ఏలూరులో టిడిపి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ పరిచయ కార్యక్రమం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగింది. ఏడు నియోజక వర్గాల్లో పోటీ చేసే టిడిపి జనసేను బిజెపి అభ్యర్థులతో మహేష్ యాదవ్ పరిచయం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. కానీ ఏలూరు వాసి, మాజీ ఎంపీ అయిన మాగంటి బాబు ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. గత కొంతకాలంగా ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. తనకు ఎంపీ సీటు ఇచ్చేది, లేనిది పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పలేదని, కైకలూరు ఎమ్మెల్యే సీటు అయినా ఇస్తారో లేదో కూడా స్పష్టం చేయలేదని, అసలు పార్టీ వ్యవహారాల్లో తనను పరిగణలోకి తీసుకోవడం లేదని ఆయన మనస్థాపంతో ఉన్నట్టు సమాచారం. గత నెల వరకు పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు, ఆ తర్వాత జరిగిన జిల్లాల పర్యటనల్లో నూ మాగంటి బాబు పాల్గొన్నారు. ఆరోగ్యం బాగున్నా,లేకున్నా, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి తెలుగుదేశం పార్టీ కార్యక్రమా ల్లో తనదైన శైలిలో ముందుకు సాగుతూ వచ్చారు.ఏలూరుపార్లమెంటుపరిధిలో, జిల్లాలో సీనియర్ నాయకుడైన చాగంటి బాబు రాజకీయ భవిష్యత్తు ఈ ఎన్నికల సమయంలో ప్రశ్నార్థకంగామారింది. ఆయన రాజకీయ భవిష్యత్తు గురించి తెలుగుదేశం అధినాయకత్వం పట్టించుకోకపోవడంతో కొంత అసంతృప్తితో ఉండి పునరాలో చనలో పడినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో ఆయనను ఉభయగోదావరి జిల్లాల వైసిపి కోఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డి సమాచారం పంపి చర్చించారని జిల్లాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదే నిజమైతే రెండు మూడు రోజుల్లో వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రలో పార్టీలో మాగంటి బాబు చేరే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ప్రస్తుతం ఆయన హైదరాబాదు వెళ్లినట్టు తెలిసింది. కాగా మాగంటిబాబు రాజకీయ భవిష్యత్తుపై మరో రెండు రోజుల్లో స్పష్టత రానుంది.




## సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన టిడిపి నేత గోపాల్ యాదవ్

**తాడేపల్లి/ఏలూరు సూర్యబ్యూరో:** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో టీడీపీ ఏలూరు పార్లమెంట్ ఆశావాహి గోరుముచ్చు గోపాల్ యాదవ్ వైసీపీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి,తణుకు వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావు , దెందులూరు వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే, ప్రస్తుత అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి, ఏలూరు పార్లమెంట్ వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కాగా గోపాల్ యాదవ్ గత నాలుగు రోజులుగా టిడిపి ఏలూరు ఎంపీ టికెట్ తనకు ఇస్తానని సింగపూర్ నుండి రప్పించి, చివరకు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అల్లుడు కి సీటు ఇచ్చారని ఆవేదన చెందారు. తనకు సీటు ఇవ్వకపోయినా, కనీసం వేరే వ్యక్తిని నియమిస్తున్నట్లు పార్టీ అధినాయకత్వం తెలియచేయలేదని విలేకరుల సమావేశాల్లో చెప్పారు.

తాను వ్యయ ప్రయాసలకోర్చి, గత సంవత్సర కాలంగా ఏలూరు పార్లమెంటు పరిధిలో పనిచేశానని, తన భార్యకు అనారోగ్యంగా ఉన్నా నియోజకవర్గం వదిలి వెళ్ళకుండా సింగపూర్ లో ఆమెకు వైద్యం చేయించాల్సి వచ్చిందని, అయినా టిడిపి నాయకత్వం తనకు అన్యాయం చేసిందనిచెప్పారు. సీఎం జగన్ ధైర్యంగా బీసీలకు అత్యధికంగా ఎంపీ సీట్లు, ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారని అన్నారు. ఈ నేపథ్యంలో అనూహ్యంగా మంత్రి కారుమూరి, ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, ఎంపీ అభ్యర్థి సునీల్ తో కలిసి సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరడం గమనార్హం.

## ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు

-నిష్పక్షపాతంగా, శాంతి యుతంగా నిర్వహించేందుకు చర్యలు



**భీమవరం,మేజర్‌న్యూస్:**స్థానిక కలెక్టరేట్ ఎం.సి.ఎం.సి హాల్లో ఏర్పాటుచేసిన ఎఫ్.ఎస్.టి వాహనాల జియో ట్రాకింగ్ విభాగాన్ని మంగళవారంజిల్లాకలెక్టర్‌సుమిత్‌కుమార్‌స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణకు 19 వాహనాలను ఏర్పాటు చేసి వాటి కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు కలెక్టరేట్ ఎంసీఎంసీ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటుచేసిన సిస్టంకు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలు(ఎఫ్ఎస్‌టీ) క్రియాశీలంగా పనిచేస్తున్నాయన్నారు.ఏదైనాఎన్నికల అవకతవక లపై ఫిర్యాదులు అందిన వెంటనే సదరు టీంలుఅక్కడకు చేరుకుని విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచిం చారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50వేలకంటే ఎక్కువతరలిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సందర్భంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గ ప్రసాద్ వున్నారు.

## సువిధ పోర్టల్‌ను వినియోగించుకోవాలి

-ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

-నగదు,మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారం,కరపత్రాల పంపిణీ తదితర ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతి పొందేందుకై సువిధ పోర్టల్ ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ సెల్‌ను కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో మంగళవారం ఉదయంవరకు సువిధ ద్వారా 319 అనుమతులకోసం దరఖాస్తులు రాగా అందులో 141 దరఖాస్తులకు అనుమతులు ఇవ్వడం జరిగిందని పలు కారణాల వల్ల 87పెండింగ్‌లో ఉంచగా 91 తిరస్కరంచడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఇంతవరకు 36,146 వాల్‌పోస్టర్లు, వాల్ పెయింటింగ్, బ్యానర్లు తదితరాలను తొలగించడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయదలచిన తేదీకి కనీసం మూడ్రోజుల ముందు సంబంధిత రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు దరఖాస్తు చేసుకోవాలని, ఆ తర్వాత రెండ్రోజుల్లో దానిపై కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. జిల్లాలో ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ద్వారా ఇంతవరకు 9.72లక్షలు, పోలీస్ బృందాలద్వారా రూ. 4.92 లక్షలు నగదు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటి వరకు 117 కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు.

## బాధిత కుటుంబానికి నారా భువనేశ్వరి పరామర్శ

-ఉమ్మడి పార్టీ అభ్యర్థి చిర్రి బాలరాజు భేటీ





**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్:**కొయ్యలగూడెం మండలం ఎర్రం పేటలో చాంద్రా కన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి. నారా చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో మనస్థాపానికి గురైమృతి చెందిన చంద్రకన్నయ్య. ఆయన కుటుంబాన్ని పరామర్శించి 3లక్షల రూపాయల చెక్కును అందజేసిన నారాభువనేశ్వరి. ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

కాగా పోలవరం నియోజకవర్గ టిడిపి,జనసేన. బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు నారా భువనేశ్వరిని మార్యధపూర్వంకగా కలిసారు. నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్తితులు ఆమెకు వివరించారు.

# ఏలూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసలేం జరుగుతుంది?

**అనుమతుల కోసం కాసుల డిమాండ్?**
**ఇస్తే ఎటువంటి పత్రాలు అవసరం లేకుండానే అనుమతులు**




**ఏలూరు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం దగ్గర ప్రతి నెల జీతాలు తీసుకుంటూ అధిక రాబడికి అలవాటు పడి పెద్ద ,చిన్న విద్యాసంస్థలు అనే తేడా లేకుండా ముప్పతిప్పలు పెడుతున్న కొంతమంది జిల్లా విద్యాశాఖ అధికారులు. వివరాల్లోకి వెళ్తే ఏలూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రోజురోజుకు జిల్లా అధికారుల దగ్గరుండి కింద స్థాయి ఉద్యోగులు పాఠశాల అనుమతుల కోసం వస్తున్న యాజమాన్యాన్ని అధిక కాసులు వసూళ్లకు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్ద విద్యాసంస్థల నుండి చిన్న విద్యాసంస్థల వరకు అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ ఆ డబ్బులు ఇవ్వని పక్షంలో అనుమతులను నిరాకరిస్తున్నారంటూ విద్యాసంస్థల యాజమాన్యం కొంతమంది వాపోతున్నారు. ఏలూరు లో ఓపెనింగ్ అనుమతులు కోసం ఒక విద్యా సంస్థ యాజమాన్యం 40 మంది విద్యార్థులతో ఒక చిన్న పాఠశాల నడుపుతున్న అనుమతులకు ఏలూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వెళి కావాల్సిన పత్రాలు అన్ని ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారులకు సమర్పించిన ఓపెనింగ్ అనుమతులకు కు రూ.30 వేలు, రికగ్నేషన్ అనుమతులకు రూ.50వేలుడిమాండ్ చేస్తే ఆ యాజమాన్యం 25 వేలు ఇస్తే గాని ఓపెనింగ్ అనుమతులు ఇవ్వలేదని సమాచారం . అంతేకాకుండా రికగ్నేషన్‌అనుమతులకురూ.50వేలు చూసుకోవాలంటూ లేనిపక్షంలో అనుమతులు ఇవ్వమంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కొందరు ఆరోపించారు .

ఇంత జరుగుతున్నా ఉన్నత అధికారులు మాత్రం పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారా? లేక వారికి కూడా ఈ లావాదేవీ ల్లో వాటాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి డబ్బులు డిమాండ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

## టిడ్కో గృహాలు పూర్తిచేసి ఉచితంగా అందిస్తాం - ఎమ్మెల్యే నిమ్మల


### 22,23 వార్డులో ఇంటింటి ప్రచారం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**అధికారంలోకి రాబోయే టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో పేదలు, మహిళలకు టిడ్కో గృహాలను ఎటువంటి రుణభారం లేకుండా ఉచితంగా అందిస్తామని పాలకొల్లు ఎమ్మెల్యే, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి నిమ్మల రామానాయుడు అన్నారు. మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో సోమవారం పాలకొల్లు పట్టణ 22, 23 వార్డుల్లో ఆయన మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి, జనసేన నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత టిడిపి ప్రభుత్వంలో గృహాలు 80 శాతం పూర్తికాగా మిగిలిన పని ఈ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అరబస్తా సిమెంటు, రూపాయి ఖర్చు నోచుకోలేదని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు. జగన్ ప్రభుత్వం గృహాలను ఇవ్వకపోగా బ్యాంకులో తాకట్టు పెట్టి లబ్ధిదారులపై రుణభారం మోపిందని, మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణభారం ఉండదు అన్నారు. పేదలు మహిళల గృహాల కోసం మొద్దు నిద్రపోతున్న జగన్ ప్రభుత్వం పై వివిధ దశలో అనేక పోరాటాలు చేసిన పేదల గురించి పట్టించుకోలేదు అన్నారు. పెన్షన్ సొమ్మును రూ 4 వేలుకి పెంచి ఇంటికి తీసుకువచ్చి అందించడం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ నియంత పాలనను గద్దెదింపేందుకు అన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారు అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు టిడిపి పట్టణ అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు,22 వార్డు మాజీ కౌన్సిలర్ వట్టం గణేష్, వార్డు అధ్యక్షుడు అల్లం తాతాజీ, సెక్రటరీ బీరక శ్రావాన్,23 వార్డు అధ్యక్షుడు మజ్జి అప్పారావు,అన్నబాత్తుల దుర్గారావు,బాలి ఏడుకొండలు, జనసేన పట్టణ అధ్యక్షులు సిదగం సూరి, పినిశెట్టి శ్రీనివాస్, తులా రామలింగేశ్వరరావు బిట్ట లక్ష్మీనారాయణ విన్నకోట గోపి ముచ్చర్ల శ్రీనివాస్ సుంకర గణేష్ మైగాపుల పద్మజ, కర్నేన రోజారమణి కర్నేనా గౌర్నాయుడు, బీరకాయ ప్రసాద్, మండాది అవినాష్, మీసాల రాము, పెండ్యాల భవాని, ద్రాక్షారపు జ్యోతి, గంధం వెంకట సుబ్బారావు, పొట్నూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో రూ.2.58 లక్షలు నగదు స్వాధీనం

-ఉంగుటూరు ఆర్వో ఎన్ఎస్ కె.ఖాజవలి వెల్లడి



**ఏలూరు/ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న క్రమంలో ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఉంగుటూరు నియోజక వర్గఎన్నికల అధికారి ,ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె.ఖాజావలివెల్లడించారు. మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జరిపిన తనిఖీల్లో 2,58,500 రూపాయల నగదు సిజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఉంగుటూరు మండలం ఉంగుటూరు గ్రామం వద్ద 53,500 రూపాయలను సీజ్ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా నిడమర్రుమండలంభువనపల్లిలో రూ.1.50 లక్షలు, గణపవరం మండలం మొయ్యేరు గ్రామంలో రూ.55 వేలు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంజరిపిన తనిఖీల్లోనగదుగుర్తించి స్వాధీనపరచుకుని స్వాధీనపరచుకున్ననగదును(స్ట్రాంగ్‌రూమ్‌లో అప్పగించడమైన దన్నరు. నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగతుందని హెచ్చరించారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం

-ఇంజనీరింగ్ కళాశాలల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు కావాలి

-మిజోరం రాష్ట్ర గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు







**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల 44వ వార్షికోత్సవం మంగళవారం ముఖ్యఅతిథిగా మిజోరంరాష్ట్ర గవర్నరు డాక్టరు కంభంపాటిహరిబాబు పాల్గొన్నారు. కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాద్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి దీటుగా ఎంతో అభివృద్ధి సాధించిందని సమాచార విప్లవం కూడా దేశంలో వచ్చిందని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో భవిష్యత్తులో కూడా ఇతర దేశాలపై ఆధారపడకుండా చదువుతోపాటు ఏదో ఒకదాంట్లో నైపుణ్యం సంపాదించి విద్యార్థులు బయటికి రావాలని సూచన చేశారు. డిఆర్‌డి ఏ వంటి సంస్థల్లో జరుగుతున్న పరిశోధన లు కూడా విద్యార్థులు పరిశీలించి వాటి నుంచి తాము కూడా భవిష్యత్తులో ఆ రంగంలో నైపుణ్యం సాధించే విధంగాకృషిచేయాలనిఆయన కోరారు. సాంప్రదా యేతర ఇంధన వనరులు అభివృద్ధి చేసి క్రూడ్ ఆయిల్ దిగుమతి తగ్గించాలని సూచన చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల నుండి కూడా విద్యుత్ వినియోగం వచ్చే విధంగా చూడాలని సూచించారు. ఇటీవల మిజోరం ప్రాంతంలో లభ్యమవుతున్న బ్యాంబో (వెదురు) నుండి కూడా విద్యుత్ వస్తుందని పరిశోధకులు చెబుతున్నట్టు ఆయన వివరించారు.కళాశాలఅధ్యక్షులుసాగిప్రసాదరాజు,కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగిరామకృష్ణ నిశాంత్ వర్మ మాట్లాడుతూ తమ కళాశాల 1980లో ప్రారంభించి 44 సంవత్సరాలలో దేశంలోని అత్యున్నత ప్రమాణాలు కలిగిన విద్య సంస్థగా అభివృద్ధి చెందిందని వివరించారు.ఏఈ సందర్భంగా మిజోరం గవర్నరు డాక్టరు హరిబాబు చేతుల మీదుగా కళాశాలవ్యవస్థాపకులు స్వర్గీయ సాగి రామకృష్ణంరాజు పేరిట పోస్టల్ ప్రత్యేక కవరు విడుదల చేశారు ఏఅనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను గవర్నర్ అందించారు.

మిజోరం గవర్నరు డాక్టరు హరిబాబుకు పాలకవర్గ సభ్యులు సన్మానం చేశారు.ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ పి కృష్ణంరాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు,కళాశాలఉపాధ్యక్షులుగోకరాజురామరాజు, ఎస్విరంగ రాజు, పాలకవర్గం సభ్యులుడాక్టర్‌కేఎస్‌విజయ నరసింహ రాజు, వెంటెక్నాలజీస్ సీఈవో వి వెంకటరాజు,తదితరులు పాల్గొన్నారు.

## కార్యనిర్వహక కార్యదర్శిగా నాయుడు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నరసాపురంకు చెందిన ఆ పార్టీయువనాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నుండి9మందికివివిధపదవులను కేటాయిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా నాయుడుకు పదవి లభించింది. నాయుడు నియామకం పట్ల నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, వాతాడి ఉమామహే శ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడి రవీంద్రనాథ్‌ఠాగూర్, సంధి నరసింహారావు, కొల్లు పెద్దిరాజు, అందే రామకృష్ణ,తదితరు లు శుభాకాంక్షలు తెలిపారు.

# పాలకొల్లులో అర్చకులు నిరసన



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** కాకినాడలో అర్చకులపై వైసిపి మాజీ కార్పొరేటర్ చేయి చేసుకోవడంపై పాలకొల్లు అర్చక బృందం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద నిరసన వ్యక్తం చేశారు, తూర్పుగోదావరి జిల్లా కాకినాడ భీమేశ్వర స్వామి వారి దేవాలయం నందు పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీతో అర్చకులు వారి విధులను నిర్వర్తించడం మాజీ కార్పొరేటర్ సిరియాల చందర్రావు ఆగ్రహించి తనకు ప్రాధాన్యత ఇవ్వలేదని అర్చకులైన సాయి శర్మ మద్దిరాల విజయ్ కుమార్ శర్మలపై చెంప దెబ్బ కొట్టడం ఆగ్రహించడం పై పలు బ్రాహ్మణ సంఘాలు, తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సాధికారత సమితి అధ్యక్షురాలు పెండ్యాల భవాని, అర్చకులు క్రిష్టప్ప, కోట అనిల్, మద్దూరి సూరిబాబు, పూర్ణయ్య రవీంద్ర తనికెళ్ళ శ్రీను హెూతాహారి తదితరులు పాల్గొన్నారు,

# ఎన్నికల కోడ్ నిబంధనలు అందరూ అనుసరించాలి



**పెదవేగి, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నిబంధనలు అనుసరించి, నడచుకోవాలని మత్యశాఖ ఏడీ, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి నరసింహారావు అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా పెదవేగి మండలం వంగూరు సమీపంలో జాతీయ రహదారి దగ్గర మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం ఎవ్వరైనా రూ. 50వేలకు మించి నగదును వెంట తీసుకెళ్ళకూడదన్నారు. అలాగే ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులు. ఇతర సామగ్రిని తీసుకెళ్ళినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలకు లోబడి మాత్రమే నడచుకోవాలని, లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని' ఆయన పేర్కొన్నారు. తనిఖీ బృందంలో పెదవేగి ఏఎస్ఐ పీవీస్వీ ప్రవీణ్, సిబ్బంది ఉన్నారు.

## శివారు ప్రాంతాలకు కూడా

# తాగునీరు అందించడమే లక్ష్యం

**- అధికారులు ప్రణాళికాబద్దంగా చర్యలు చేపట్టాలి**



భీమవరం,మేజర్‌న్యూస్ : స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో వేసవిలో తాగునీటి సరఫరా కోసం మంగళవారం కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్యతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటిఎద్దడినివారణకుయాక్షన్‌ప్లాన్ రూపొందించాలన్నా రు. తాగునీటి సరఫరాకుమే, జూన్ 2 నెలలు ఎంతో కీలకమైనవి అన్నారు. కాలవలు కట్టివేసే లోపుగా అన్ని తాగునీటి చెరువులను పూర్తిగా నింపాలని ఆదేశించారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి పరిస్థితి ఎదురైనా నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాగునీటి పనులు ఏవి పెండింగ్ ఉంచరాదని, ప్రాధాన్యత ప్రకారం పనులను చేపట్టాలని,మంజూరైన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. జిల్లా శివారు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి నీటి సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, ఇరిగేషన్ ఈఈ దక్షిణా మూర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ బి.ఇనాగేశ్వరరావు,మున్సిపల్ కమిషనర్ శ్యామల,జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ

**-ఎన్నికల కమాండ్ కంట్రోల్ సిబ్బందితో జిల్లా కలెక్టర్**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఎన్నికల కమాండ్‌కంట్రోల్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌ఆదేశాల ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు, వారివినతుల స్వీకరణకు వివిధ వ్యవస్థలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకొనేందుకు ఇవన్నీ దోహదపడతాయని తెలిపారు. సి-విజిల్, కాల్ సెంటర్, 1950 హెల్ప్‌లైన్ తదితర విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఆయా విభాగాలకు వచ్చే ఫిర్యాదులను, వినతులను విశ్లేషించి, సంబంధిత అధికారులద్వారా వాటిపై తక్షణమే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఇలా ఇప్పటివరకు వివిధ విభాగాలకు అందిన ఫిర్యాదులు, వినతులను ఎక్కువ మొత్తంలో పరిష్కరించడం జరిగిందన్నారు. అక్రమాలపై ఉక్కుపాదం మోపే సి విజిల్ యాప్ : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేసేందుకు, అక్రమాలపై వీలైనంత వేగంగా,సాక్షాధారాలతో సహా ఫిర్యాదు చేసేందుకు ప్రజలకిచ్చిన గొప్ప అవకాశం సి-విజిల్ మొబైల్ యాప్. ఇటీవలే అందుబాటులో వచ్చిన ఈ యాప్‌ను పౌరులు ఎవరైనా గూగుల్ ప్లే స్టోర్ నుంచి తమ మొబైల్‌కు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. 24 గంటల కాల్ సెంటర్ : ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన వెంటనే, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకుజిల్లాస్థాయికాల్‌సెంటర్ ఏర్పాటయ్యిం ది. ఫోన్ నెంబర్లు08816-299616,08816-299617, 08816-299618లకు ఫోన్‌చేసి ఫిర్యాదుచేయవచ్చుఅన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర్ రావు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నుండి వై.యస్.ఆర్ పార్టీలోచేరిక



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని పెద్దమైనవానిలంక గ్రామంలో అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు ఆధ్వర్యంలో సంకరపు పోతురాజు,సంకరపు వెంకటేశ్వరులు, సంకరపు పాండురంగారావు, వాతాడి హరిచంద్ర, బొడ్డు సోమరాజు, మైలా శాంతారావు, మైలా లక్ష్మీనరసింహ (నాని), సంకరపు ముత్యాలరాజు, సంకరపు ఏడుకొండలు, సంకరపు విష్ణు, ఒడుగు సురేష్, వారి కుటుంబ సభ్యులు జనసేన పార్టీ నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలోకిచేరారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారికి పార్టీ కండువా వేసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోపలువురు పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## నేడు మక్కినవారిగూడెంలో నారా భువనేశ్వరి పర్యటన

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుసతీమణినారాభువనేశ్వరి మక్కినవారిగూడెంలో బుధవారం పర్యటిస్తారని సర్పంచ్ మెతుకుమిల్లి గోపాల్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబును జైలులో పెట్టారని మనస్తాపంతో మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన అబ్బదాసరి కృష్ణ మృతి చెందాడు. ఈ నేపథ్యంలో నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా భువనేశ్వరి బుధవారం కృష్ణ కుటుంబ సభ్యులను ఓదార్చుతారని ఆయన తెలిపారు.

## ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ డి దుర్గా మహేశ్వర రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం టి.నరసాపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో తన సిబ్బందితో మంగళవారం దాడి చేసి 4,080 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలి

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లవరపు సూర్య తేజ ఆదేశం**




**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ప్రతి కదలికపై క్షుణ్ణంగా పరిశీలించాలని మద్యం, నగదు అక్రమ రవాణా వంటి వాటిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పోలవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లవరపు సూర్యతేజ అధికారులను ఆదేశించారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద రెవిన్యూ పోలీసు ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్య తేజ మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చెక్ పోస్ట్ లు వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. ఇంటర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. అక్రమ మార్గంలో తీసుకెళ్లేందుకు వివిధ మార్గాలను అన్వేషిస్తుంటారని వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఎటువంటి ఆధారాలు లేకుండా నగదు గాని ఇతర వస్తువులు గాని తీసుకెళ్తే సీజ్ చేయాలన్నారు. అలాగే శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని రెవిన్యూ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు

**-జ్యూట్ మిల్ కార్మికులకు ఓటింగుపై అవగాహన కల్పిస్తున్న డీపీఓ**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్నిపెంచిప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా స్వీప్ నోడల్ అధికారి,జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎన్నికల అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. మంగళవారం కొత్తూరు జ్యూట్ మిల్ కార్మికులతో ఏర్పాటు చేసిన ముఖాముఖీ కార్యక్రమంలో డీపీఓశ్రీనివాస విశ్వనాధ్ పాల్గొని మాట్లాడారు. ఈసందర్బంగాఆయనమాట్లాడుతూబలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరు ఓటు హక్కు వినియోగించుకునే దిశగా జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్వీప్(సిస్టమటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం తమ కార్మికులు అందరు పోలింగులో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సి విజిల్ ద్వారా అందే పిర్యాదులను 100 నిమిషాల లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా వాట్సాప్ మెసేజ్, ఫొటోలు ద్వారా ఎన్నికలకు సంబంధించిన నిజమైన, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు 9491041435 వాట్సాప్ నెంబరుకు కూడా పంపవచ్చన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో ఓటుహక్కు వినియోగంపై డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పెదపాడు ఎంపీడీఓ తేజరతన్, తాసిల్దార్ వి.భావన్నారాయణ,డెప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాథరావు, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ ఏ. శ్రీనివాస్, లేబర్ ఆఫీసర్ జే.గోపాలకృష్ణ, జ్యూట్ మిల్ హెచ్.ఆర్ మేనేజర్ సురేష్, విస్తరణ అధికారిసూర్యకుమార్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి .. కావలి నాని



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కావలి నాని అన్నారు.మంగళవారం స్థానిక ఆరవ వార్డులో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న అనేక సమస్యలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో పరిష్కారం లభించింది అన్నారు. పట్టణంతోపాటు నరసాపురం, మొగల్తూరు మండలాల్లో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటుచేసి ప్రజలకు అవసరమైన పనులు అక్కడే జరుగుతున్నాయన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గానికి వేల కోట్లు తీసుకువచ్చి మౌలిక సదుపాయాలు కల్పించారని మే నెలలో జరిగే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని నానికోరారు.ఈ కార్యక్రమంలో మల్లాడి బుజ్జి, మార్కండేయులు, నిడుమోలు ఉమా తదితరులు పాల్గొన్నారు.

# చామకూరి పాలెంలో జనసేనలో చేరికలు



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు,బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై మండలంలోని చామకూరిపాలెం గ్రామానికి చెందిన దొంగ ధర్మారావు, బొక్కా సత్యనారాయణ, దొంగ రెడ్డియ్య, కవురు రాజేష్, కవురు నాగరాజు, కవురు విజయ్, యాండ్ర శ్రీనివాస్, దొంగ రాంబాబు, బొక్కా శ్రీనివాస్, బొక్కా వెంకన్న, బొక్కా చిట్టిబాబు, పి శ్రీనివాస్, కవురు కొండయ్య, పి శేఖర్, కవురు నరేంద్ర, కవురు గంగులు, బొక్కా నరసింహస్వామి, కవురు నరసింహస్వామి, కవురు సాయిబాబు, బొక్కా గణేష్, కవురు మణికంఠ స్వామి, కవురు ప్రసాద్, కవురు తరుణ్, బొక్కా వరప్రసాద్, బొక్కా చిన్న చిట్టిబాబు, కవురు పండు, చామకూరి రాంబాబు, చామకూరి నరసింహస్వామి, కవురు చిరంజీవి, బొక్కా నాగరాజు, బొక్కా సుబ్బారావు, బొక్కా ఆనంద్, బొక్కా వేణు, కవురు ముసలయ్య దాదాపుగా 100 మంది నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, వలవల నాని, బందెల రవీంద్ర, నిప్పులేటి తారకరామారావు, యడ్లపల్లి మహేష్, కుసుమ కిరణ్, నల్లి రాజు, కప్పల నిఖిల్, యర్రంశెట్టి మధు, జడ్డు మల్లిఖార్జునరావు, చామకూరి రమేష్, చామకూరి దుర్గాప్రసాద్, చామకూరి సురేష్, చామకూరి ఏసురాజు, చామకూరి రవి, గన్నాబత్తుల నాగరాజు, ఈవన రాంబాబు, చామకూరి రాధాకృష్ణ, బెల్లంకొండ గణేష్, చామకూరి మూలాస్వామి, గన్నాబత్తుల ఏడుకొండలు, గన్నాబత్తుల దాసు, ఈవన రాంబాబు, దేవిరెడ్డి పెద్ద ప్రసాద్, దేవిరెడ్డి చిన్న ప్రసాద్, దేవిరెడ్డి వర్మ, దేవిరెడ్డి మణికంఠ, గుబ్బల వంశీ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# కూటమి సభ్యులు గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** పోలవరం నియోజకవర్గంలో జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు గెలుపే లక్ష్యంగా పనిచేద్దామంటూ జనసేనాజిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ పిలుపునిచ్చారు .మంగళవారం జీలుగుమిల్లిలో బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్ నివాసం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఐక్యంగా ఉండి వైయస్సార్సీపి నీ ఓడించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాదు,జీలుగుమిల్లి మండలం జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, నాయకులు పులగం సుబ్బారెడ్డి, రేపాక గోపాలం,కోలా మధు,కక్కిరాల రాములు,గుడ్ల రాంబాబు,గుజ్జు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదుపై విచారణ

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** టి.నరసాపురం సొసైటీ వాటర్ ప్లాంట్ మూయడానికి కారణాలు, ప్లాంట్‌లో పని చేసే సిబ్బందికి న్యాయం చేయాలని, సొసైటీలో విలువైన సామాగ్రి చోరీకి బాధ్యులెవరు నష్టాన్ని వసూలు చేయాలని ఇటీవల స్పందనలో టి.నరసాపురం గ్రామానికి చెందిన డివిల్సన్ బాబు ఫిర్యాదు చేశారు. జిల్లా కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మోహన్ బాబు మంగళవారం విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి నివేదికను కలెక్టర్ కు అందజేస్తాము అన్నారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ పరిశీలించిన పోలవరం డిఎస్పి



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** సార్వత్రికఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలవరం డిఎస్పి ఎన్ సురేష్ కుమార్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆంధ్ర - తెలంగాణ రాష్ట్ర సరిహద్దు తాటాకులగూడెం చెక్ పోస్ట్ ను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి మద్యం రవాణా చేయకుండా తనిఖీ చేయాలని సూచించారు. ప్రతి వాహనాన్ని విధిగా తనిఖీలు చేపట్టాలని అన్నారు. ఇక్కడ సిబ్బంది ఎంతమంది ఉన్నారు అడిగి తెలుసుకున్నారు.విధి నిర్వహణలో అలసత్యం వహిస్తేచర్యలుతప్పవన్నారు. వీరితోపాటు జీలుగుమిల్లి ఎస్ఐ వి.చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శోభనాచల స్వామి ఆలయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి గట్టుపై వేంచేసి యున్న శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నృసింహ స్వామివార్ల ఆలయ కార్య నిర్వహణ అధికారిగా డి.సురేష్ బాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన దృష్టికి వచ్చిన దేవస్థానం సమస్యలన్నీ పరిష్కరిస్తానని తెలిపారు.

## టిడిపి గెలుపే మా లక్ష్యం

**-బడేటి చంటి, రెడ్డి అప్పలనాయుడు**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు ఎమ్మెల్యేగా బడేటి చంటి గెలుపునకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని, అత్యధిక మెజార్టీ సాధించే దిశగా జన సైనికులు పాటుపడాలని జనసేన ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం వపర్‌పేటలోని జనసేన కార్యాలయంలో ఏలూరు అసెంబ్లీ కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి,జనసేన ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడుల కలయిక కార్యక్రమం టిడిపి,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పొత్తు ధర్మాన్ని పాటిస్తూ బడేటి చంటి నాయకత్వానికి మద్దతిస్తున్నామని, భవిష్యత్తులో ఆయన గెలుపునకు జనసేన నాయకులు,కార్యకర్తలు డివిజన్‌ల వారీగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. బడేటి చంటి మాట్లాడుతూ పెరిగిన బాధ్యత, పంచుకునే పనితీరుతో నియోజకవర్గంలో గెలుపు సునాయాసమని ధీమా వ్యక్తం చేశారు. పొరపొచ్చాలు లేని పొత్తు వాతావరణంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి,జనసేన,బీజేపీల గెలుపు జెండాను స్వేచ్ఛగా ఎగరేయాలని పిలుపునిచ్చారు.